సంసారం

"ఏమేవ్ ఇలారా."

"............"

"ఈశ్వరా! నా గొంతుక చించుకొన్నా దానికి వినబడదే. ఏమిచేయను భగవంతుడా."

"వస్తున్నానండీ, అంతలోకే దేముళ్ళకు దయ్యాలకు చెప్పవలసిన అవసరమే మొచ్చిందండీ."

"నిన్ను పిలవాలంటే రేపటినుంచి ఇంటినిండా లౌడ్‌స్పీకర్లు పెట్టించాలి. ఒకసారా! రెండుసార్లా!! లక్షసార్లు గొంతుక బొంగురు పోయేటట్లు పిలిచాను. అదిగాక ఏమికాలమే!"

"కాలాని కేమండీ. అయినా నే నొచ్చానుగా. ఇంకెందుకండీ భాగోతం."

"కాలానికి కాదూ. మాకాలంలో ఇలాగ చేశామా. ఓయ్ అంటే ఆ మాట పూర్తిగాకుండానే ఆఁ అని సమాధానం చెప్పేవాళ్ళం. అయినా ఎప్పుడేనా ఎదురు చెప్పామా. నేను చెప్పేదంతా నీకు భాగోతం అయిందటే. ఏమి విడ్డూరం. ఏమి విడ్డూరం."

"విడ్డూరాని కేమొచ్చిందిప్పుడు. ఉల్లిపాయలు తరుగుతుంటే వాళ్ళ కోడలు కొంతింవచ్చి ఏదో చెప్తుంటే ఆలకిస్తున్నాను. ఇంతలోకే భంయ్, భంయ్‌మని మీరు కేకలు మొదలుపెట్టారు. వచ్చినవారు ఏమనుకుంటారండీ. నాగరికత తెలుసుకొని మాట్లాడాలిగాని."

"అదేమిటే. పనిచేస్తూ వూసులు వింటుంటే నా పిలుపులు నీకు వినిపిస్తాయా. నేనేమి కుక్కనా భంయి, భంయిమని అరవటానికి. ఇదంతా నా కర్మం. ఈ కాలపు కోడళ్ళు అత్తల్ని కుక్కలక్రిందా, పందులక్రిందా జమకట్టేస్తున్నారు. ఎంత మార్పేశావురా భగవంతుడా."

"ఇంక రాగాలు మొదలెట్టాకేమిటి. మీ అబ్బాయి వచ్చేవేళయింది ఇంక ఊరుకుందురూ."

"అబ్బాయి లేనప్పుడు నోటికివచ్చిన మాట లనటమూ, రాగానే ఏమీ ఎరగని సాంచారిలాగ వుంటటమూనా! ఏమి జిత్తుల మారివే. నీతో నేను వేగలేను. నేను యింక ఈ యింట్లో వుండే ఆశలేదు" అని కాళ్ళు చాపుకొని, కూనిరాగాలు పెట్టూ, పంచెకొంగుతో కళ్ళనీళ్ళు తుడుచుకుంటూ కూర్చుంది నారాయణమ్మ.

అప్పుడే లోనికి వస్తూ తల్లి మాటలు విన్నాడు సుదర్శనం. ఆఫీసులో కళ్ళు చించుకొని చేతిలోని పార్కరుపెన్నుకు పనిచెప్పి, తను చిన్నప్పుడు వున్న ఆస్థి రెండెకరాలు కెట్టి కప్పచెప్పి నేర్చుకొన్న అక్షరాలు, అంకెలూ వ్రాసి ఉసూరుమంటూ ఇంటికి వస్తే, యింటిదగ్గఱ అత్తాకోడళ్ళ యుద్ధం. ఏదో పూర్వపు మనిషి, అని లక్ష్మి వూరుకోదు. పెద్దదయి యుండి కూడా చిన్నదాని లెక్ఖేమిటని అమ్మ ఊరుకోదు. మధ్య తను నలిగిపోవటం తప్ప ఏమీ ప్రయోజనం లేదు. అమ్మకు ఆగ్రహం వచ్చినా, అనుగ్రహం వచ్చినా పట్టడానికి ఇంద్రాదిదేవతలుకూడ చాలరు. సుదర్శనం ఎవరిని ఏమనగలడు? అటు కన్నతల్లి, ఇటు భార్య. ఇలా ఆలోచిస్తూ అలసిపోయిన సుదర్శనం "లక్ష్మీ" అని చిన్న కేక వేశాడు.

"ఆఁ" అంటూ ఎదురుగా 'టీ'తో ప్రణయాంబుధి నిల్చునివుంటే తన కేదో చల్లని గాలి వీచినట్లు అలసిన నరాలకు సేద దీర్చినట్లయింది.

"టీ త్రాగండి" అన్న మృదువైన మాటలు, పోయిన ప్రాణాన్ని మళ్ళీ బొందెలో పడవేసినై.

పేదకు దొరికిన పెన్నిధివలెనున్న అమృతములాగ, ఒక్కొక్క గుటక వేస్తూ, చిరునవ్వు తొలకరించుచున్న సుందరముఖాన్ని చూస్తూవుంటే తనకు గలిగిన అలసటఅంతా పోయి తనలో ఒక నూత్న తేజో వికాసాన్ని గలిగిస్తుంది.

ఏమీ తోచక పిచ్చివానివలె, అయస్కాంతపు పద్మముల్లాగ ఆకర్షిస్తున్న ఆమె సొగసు కళ్ళలోకి చూస్తూ కూర్చున్నాడు. సుదర్శనానికి ఆమె ఒక రంభలాగ కనిపిస్తుంది.

"నీలో ఎన్నడు చూడని అందాన్ని చూస్తున్నాను లక్ష్మీ."

"పోదురూ" అని ఖాళీ చేసిన టీగ్లాసు తీసుకొని లక్ష్మి తుర్రుమని లోపలికి వెళ్ళిపోయింది.

* * *

"రండి అన్నయ్యగారూ! చాలరోజు లయిందండి మీరు వచ్చి. ఏదో దారి తప్పి వచ్చినట్లున్నారు"

"దారి తప్పట మెందుకండి. రావాలనే వచ్చినప్పుడు."

"దాని కేమిలెండి. అమ్మా! లక్ష్మీ! నాన్నగారికి చెంబుతో నీళ్ళు తీసుకురా కాళ్ళు కడుక్కుంటారు."

లక్ష్మి చెంబుతో నీళ్ళు తీసుకవచ్చింది. తన తండ్రి ఎందుకు వచ్చాడో తనకు తెలుసు. అందుకు అత్తగారికి యిష్టముండదని కూడ తెలుసు.

"అన్నయ్యగారూ! మీ వూరి విశేషాలేమిటండి. పరిస్థితులు ఎలాగున్నాయి. ఏమిటి సంగతి. అయ్యో! నామతి మండ. ఏమే అలా చూస్తూ నుంచొన్నావేమే. నాన్నగారికి టీ చెయ్యమ్మా! అది గాక అన్నయ్యగారూ! లక్ష్మి వట్టి పిచ్చిపిల్లయి పోయిందండీ."

"అత్తగారి తెలివితేటలు ఏమీ అబ్బలేదనుకుంట."

"నా తెలివితేటలబ్బితే బాగుపడిపోను. నా ఆచారాన్నంతా మంట గలుపుతున్నారు. ఎంతో పూజనీయంగా చూసుకుంటున్న "గోవిందనామాలు" పుస్తకం ముట్టుకోదుగదా! కన్నెత్తి అయినా చూడదంటే నమ్మండి. ఏమిటో తగనిగొడవొచ్చిపడిపోయిందండీ. మా కాలంలో..." అని ఏమో చెప్పబోతూండగా,

"అబ్బాయి ఇంకా రాలేదే. వచ్చే టయమయింది" అని లక్ష్మి తెచ్చియిచ్చిన టీ త్రాగి ఇప్పుడే వస్తానని చెప్పి అలా బజారుకు వెళ్ళాడు నర్సయ్య.

నర్సయ్య డబ్బుగలవాడు. సుదర్శనం వారియింటికి మట్టపుమాపుకు వెళ్ళాడు. వారికి వీరికి బాదరాయణ సంబంధంవుంది. సంబంధంవున్నా కలుగజేసుకొని ఒకరి యింటికి పదేపదే వెళ్ళే రకంగాదు సుదర్శనం. చదువుకున్నవాడూ, వయసుకూడా తగినవాడూ, బుద్ధిమంతుడూ అని సుదర్శనానికి తన కూతురి నివ్వదలచాడు నర్సయ్య. లక్ష్మికూడా అందుకు ఇష్టపడింది. సుదర్శనం తండ్రి తన కొడుకు

"అప్పుడే చెయ్యిపెట్టావు టే. నీవు ఏది పట్టుకున్నా అది భస్మమవటమే తప్ప ఏమీ మిగలదు."

వివాహం చూడకుండానే చనిపోయాడు. తండ్రి సంపాదించిన రెండెకరాలు తన చదువుకు అయిపోయాయి. సుదర్శనం స్వంత రెక్కలమీద ఇల్లు అనేది కూడ కట్టాడు. ఆ యింటిలో ఒకభాగం వారికి వుంచుకొని మిగిలినభాగము అద్దెకిచ్చాడు. తల్లి నారాయణమ్మ, లక్ష్మి, సుదర్శనం. ఇదే వారి కుటుంబం. పండుగకు లక్ష్మిని తీసుకు వెళ్ళుదామని నర్సయ్య వచ్చాడు.

ఆ రాత్రి భోజనాలయ్యాక లక్ష్మి తండ్రికి పడక అమర్చి, అత్తగారి పడక గురించి తనకు శ్రోక్యము లేదు గనుక సుదర్శనం గదిలోకి వెళ్ళి దగ్గర కూర్చొంది. సుదర్శనం భార్యతో

"మీ నాన్నగారితో వెళ్తావా" అని అడిగాడు.

"మీ యిష్టం. మీరు పంపుతే వెళ్ళుతాను" అని అదోలాగ చెప్పడం చూచి

"ఏం లక్ష్మి! అలాగున్నావు. సంగతేమిట"ని బుజ్జగించి అడిగాడు.

"మనకో బుజ్జి పాపాయి త్వరలోనే మనకు సంతోషాన్ని గల్గించడానికి మనింటికి రాబోతున్నాడు" అని చిరునవ్వుతో చెప్పింది.

"అమ్మ దొంగా! అయితే ఆఱవ నెలన్నమాట" అని సుదర్శనం ఆలోచించి చెప్పాడు.

"అమ్మను అడిగావా"

"మీ అమ్మగారిదో మతం గాదు. ఇప్పుడన్నా మాట తర్వాత ఉండదు. అందుచేత..."

"ఏదెలాగయినా ఆమె మన యింటిపెద్ద. ఏమీ అడ్డు చెప్పదులే."

"అందుచేత"

"అడగమని అంటున్నాను." అని చెప్పి లక్ష్మిని తనవైపుకు లాక్కున్నాడు.

"చాల్లెద్దురూ! నేర్చారు" అని లక్ష్మి తన పక్కమీదకు వెళ్ళిపోయింది.

* * *

సుదర్శనానికి నిజంగా పిచ్చిపట్టినట్లుగా ఉంది. లక్ష్మివెళ్ళి కొన్ని నెలలు గడిచినై. బుధవారంకోసం ఎదురుచూస్తూ వున్నాడు. ఆనాడు లక్ష్మి ఓ బుజ్జాయితో వస్తుందని టెలిగ్రాము వచ్చింది. నిజంగా కాలము మీద, కాల వేగముమీద చాల కోపము వచ్చింది. టెలిగ్రామువచ్చిన దగ్గఱనుంచి మరీ మందంగా గడియారం తిరుగుతున్నదనుకొన్నాడు. సరిగ్గా ఆరోజు, ఆగంట, ఆ నిమిషానికి బండి ప్లాటుఫారముమీద ఆగింది. అంతకు గంటనుంచి ప్లాటుఫారాన్ని సుదర్శనం తన కాళ్ళతో అరుగదీస్తున్నాడు. చిరునవ్వుతో లక్ష్మిముఖం కనుపించేసరికి చేతిలోని పిల్లవాడిని గబుక్కున తీసుకొని గట్టిగా అదుముకొని బుగ్గ కొరికాడు.

"అరె! ఎంతపని చేస్తున్నారు!! అంత తొందరవుతే ఎలాగు. ఆగండి" అన్న భార్యమాటలు విని తల పైకెత్తి చూచాడు. లక్ష్మి, ఎవరన్నా చూస్తే నవ్వుతారని, వెక్కిరిస్తున్నట్లుగా చూచింది. నీకోసం

నా యనమ్మ ఎదురుచూస్తుంటుందిరా." అని ఓ కూలివానిని చూచి యింటికి బండి కట్టించుకొని వచ్చారు. గుమ్మములో నుంచే నారాయణమ్మ పిల్లవాడికి దిష్టి తీసి లోపలకు తీసుకవెళ్ళింది.

లక్ష్మి కూడా లోపలకు వస్తుంటే,

"అదేమిటి పిల్లా! బుద్ధి వుండ నక్కర లేదటే! కాళ్ళు కడుక్కోకుండా లోపలకు వస్తావా? అయినా నే వేగలేనమ్మ ఈ యింటిలో! మా కాలంలో..."

"వేగనియ్యక నేనేం పట్టుకొన్నానా" అని అడ్డు వచ్చింది లక్ష్మి.

"పట్టుకొన్నా నోరు మూసుకొని వుండవలసిందే" అని కళ్ళనీళ్ళు పెట్టుకొంది నారాయణమ్మ.

"అదేమిటే అమ్మా! అప్పుడే కళ్ళనీళ్లు పెట్టుకోవలసిన అవసరం ఏమొచ్చింది. అది చిన్నది. దానికి తెలియదు. నీవు చెప్పాలి కాని కళ్ళనీళ్ళు పెట్టుకోవలసిన అవసరమేమొచ్చింది. 'శుభమా' అని అది వస్తే అప్పుడే ఏడ్పులు శాపనార్థాలున్నూ"

సుదర్శనం ముఖం కొంచెం నలుపు కారటం చూచింది లక్ష్మి.

"అది యింకా చిన్నదా! అయినా ఎవరెలా పోతే నాకేం. పెళ్ళాన్ని వెనకేసుకొని వచ్చాడులే. నాకన్న అదే ఎక్కువ వాడికి" అంటూ పిల్లవాడిని మంచంమీద పడుకోబెట్టి లోపలకు వెళ్ళిపోయింది నారాయణమ్మ ముక్కు పైకెగచీదుకుంటూ.

లక్ష్మి మనస్సు చచ్చిపోయినంత పనైంది. తనవల్లేకదా అత్తగారికి యింతకోపము. ఆవిడ అసలే మూర్ఖపుమనిషి. తను పట్టిన కుందేలుకు మూడేకాళ్లనే రకం. సుదర్శనం కూడ అలా బయటకు వెళ్ళిపోయాడు. ఎవరేమి చేసినా చంటిపిల్లవాడి సంరక్షణ తనదే గనుక ఏడుస్తున్న చంటిపిల్లవాడిని బుజ్జగించింది లక్ష్మి.

పిల్లవాడికి పాలిచ్చి నిద్రబుచ్చి లోపలకు వెళ్లింది. నారాయణమ్మ ఏదో గొణుగుకుంటూ ఓమూల గోవిందనామములు పుస్తకాన్ని తిరగవేస్తుంది. లక్ష్మి బియ్యముతీసి తపాలలో పోసింది. అంతలో నారాయణమ్మ

"అప్పుడే చెయ్యిపెట్టావటే. నీవు ఏది పట్టుకున్నా అది భస్మమవటమే తప్ప ఏమీ మిగలదు. అయినా ఎప్పుడేనా వంట చేశావటే ఈ యింటిలో. నీ చేతితో ఎప్పుడేనా తిన్నానటే నన్నూ నా ఆచారమంతటినీ, మా తాతల కాలం నుంచి వచ్చిన ఈ పుణ్యాన్ని అంతా పాడుచేస్తున్నావు."

"నేనేమన్నా వంటచేశా నేమిటండీ. బియ్యము పట్టుకొనేటంతలో మీ ఆచారాన్నంతటినీ పోగొట్టానా. అంత పెద్ద పెద్ద కేక లెందుకండీ" అని లక్ష్మి మెల్లగా అని అక్కడనుంచి పైపువద్దకు నీళ్ళ బిందె తీసుకొని వెళ్ళింది.

ఇలాగే రోజులు గడుస్తున్నయ్. అత్తాకోడళ్ళ ముఖాలు ముఖాముఖి కలుసుకున్నా, మాటలు పెళుసుగానే వస్తున్నయ్. సుదర్శనం లక్ష్మి పెట్టిన రెండు మెతుకులూ గొంతుకలో వేసుకొని వెళ్ళుతున్నాడు.

ఒకరోజున నారాయణమ్మ తమ్ముడు గోవిందం వచ్చాడు. అక్క నారాయణమ్మను తన కొడుకు పెళ్ళికి తీసుకపోదామని వచ్చాడు. చాలరోజుల కొచ్చినందువల్ల తమ్ముడిని పదిరోజు లుండమని బలవంతం చేసింది. ఈ పదిరోజులు అక్కడే వుండవచ్చునని మరునాడే ప్రయాణానికి సిద్ధము కమ్మన్నాడు గోవిందం. వచ్చిన రోజు రాత్రి భోజనాలయ్యాక తీరుబడిగా కూర్చున్నారు అక్కా తమ్ముళ్ళు. లక్ష్మికి పెళ్ళికి వెళ్లడానికి ఇష్టములేదు. అదీగాక సుదర్శనం కూడా, ఆఫీసులో ఇనస్పెక్షను వుండుటవల్ల, రాలేనని చెప్పాడు. అందుచేత ఇష్టమున్నా, లేకపోయినా లక్ష్మి ఉండవలసి వచ్చింది.

"అమ్మాయి ఏదక్కా? ఒకసారి పిలవ" మని అక్క నారాయణమ్మతో అనగా

"నీవే పిలవరా," అని నారాయణమ్మ ముఖము అటువైపు త్రిప్పి అంది.

అదిజూచి గోవిందం మళ్ళీ "నువ్వే పిలవ్వే" అన్నాడు.

"అది నేను పిలిస్తే రాదురా! నీవు పిలిస్తే పిలువు. లేకపోతే మానెయ్యి" అని కోపముతో అంది నారాయణమ్మ.

ఇంతలో లోపల పిల్లాడు కేరుకేరుమని ఏడుస్తున్నాడు. వినగానే నారాయణమ్మ లోపలకువెళ్లి చంటాడిని తీసుకొని ఎత్తుకుంది. వాడు ఎంతకూ ఏడుపు మానక పోవటం చూచి, తను వాడికోసం కొన్న బొమ్మలూ, అవీ తెచ్చి ఎదురుగా పెట్టింది. అయినా ఏడుపు మానలేదు.

"చూశావురా! పిల్లాడు ఇలా ఏడుస్తున్నా వినిపించుకొన్నదేమో! వాడి గొంతుక పగిలిపోతున్నా కొంచెము పాలు పొయ్యదు. కని వదిలిపెట్టేసింది. మొగుడుతో మాట్లాడుతూ కూర్చుంది. ఇదిరా వరుస" అని తమ్ముడుతో చెపుతున్నంతలో,

"నేనేమి మాటలాడటం లేదు. వారికి భోజనము వడ్డిస్తూ వుండటమువల్ల ఆలస్యమయింది" అని లక్ష్మి పిల్లాడికోసం వచ్చింది.

"చాల్లేవే! ఊరుకోరా బాబూ! ఏడువకు" అని మనుమడిని భుజముమీద వేసుకొని త్రిప్పుతూవుంది.

అత్తలకు కోడళ్లకన్నా కోడళ్లకు పుట్టిన పిల్లలమీద మక్కువెక్కువ. కోడలు చచ్చినా బ్రతికినా మనుమడు బాగుండాలి. ఇదీ వారి కోరిక.

"పాలిస్తాను. ఇలా యియ్యండి" అని లక్ష్మి చేతులు చాపింది.

"తీసుకో అమ్మా! తీసుకో!! నీయిష్టము వచ్చినట్లు చేసుకో" అని పిల్లవాడిని మంచముమీద పడుకోబెట్టింది.

ఇదంతా గోవిందం చూచాడు. ఇద్దరూ ముఖాలు చూసుకోకుండా మాట్లాడటము, పిల్లాడిని చేతి కివ్వకుండా మంచముమీద పడుకోబెట్టటమూ అంతా చూచాడు.

"అమ్మా! నీవు అబ్బాయి తప్పకుండా తమ్ముడి పెళ్ళికి రావాలి."

"వారికి ఆఫీసులో పనివుందిట. సెలవు ఇవ్వరట. అందుచేత వారితోపాటు నేనూ రావటానికి వీలులేదండి."

"అబ్బాయి ఈ నాలుగు రోజులూ హోటలులోనైనా భోంచేస్తాడు. నీవు తప్పకుండా వచ్చి తమ్ముడి పెళ్ళి జరిపించాలి."

"అదేమిటి బాబాయిగారూ! నేను రాక

వేదాంతి:—

మనం ఒకింతగా దానం చేస్తే, మరికొద్ది కాలానికే అది మనకు రెండింతలుగా తిరిగొస్తుంది.

శ్రోత:—

మీరు పలికింది అక్షరాలా నిజమండీ! నేను గడచిన సంవత్సరములో నా కుమార్తెను ఒకరికి కన్యాదానం చేశాను. అప్పటికప్పుడే కూతురూ అల్లుడూ యిద్దరూ వచ్చి నాయింట కాపురం బెట్టారు.

—గోపిశ్రీ

పోతే పెళ్ళి ఆగిపోతుందంటారా? వారికి హోటలు భోజనము సరిపడదు ఆ సంగతి అత్తయ్యగారికికూడ తెలుసు" అని పిల్లాడిని తీసుకొని లోపలకు వెళ్ళింది సుదర్శనం ఏదో ఆఫీసుపని గదిలో కూర్చొని చూసుకుంటున్నాడు

"అబ్బాయిని కూడా అడగనేంటేఅక్కా" అని గోవిందం అడిగినదానికి

"వాడిని అడిగినా అదే చెప్పతాడు. పోనీ అడుగు" అని అక్క తమ్ముడికి పెడసరపు సలహా చెప్పింది

సుదర్శనం కూడా అదే సమాధానం చెప్పాడు "మీ అమ్మాయివస్తే తీసుకవెళ్ళండి నాకేమి అభ్యంతరంలేద"న్నాడు. కాని లక్ష్మి రానంది

"వా రెవ్వరూ రాకపోతే నేను రానురా"

"మీ రెవ్వరూ రాకపోతే పెళ్ళే మానేస్తాను" అని గోవిందం నిరాశపూరితమైన స్వరంతో అనగా

"అదేంటిరా! అలా గంటావు! అటువంటి మాటలు శుభమా అంటూ అనకురా" అని నారాయణమ్మ అంది

"నీ సంగతి అంతా నేను తెలుసుకున్నాను. నువ్వు వాళ్ళను రమ్మంటే వస్తారు. నాగురించైనా, నీ మేనల్లుడు గురించైనా, అబ్బాయితో రమ్మనమని చెప్పు"

"వాళ్ళను బ్రతిమాలమంటా వేమిటిరా? నేను చస్తే వాళ్ళను రమ్మనమని అడుగను"

"అయితే నా సంచి ఇలా యివ్వండి" అని లేచి చొక్కా తొడుక్కోవటం చూచి,

"ఊరుకోరా! నామీద ఒట్టు నీవు వెళ్లావంటే" అని నారాయణమ్మ తమ్ముడిచేయి పట్టుకుంది.

"మీరు ముగ్గురూ పెళ్ళికి రాకపోతే నామీద ఒట్టు" అని గోవిందం సంచి తీసుకొని బయలుదేరాడు. నారాయణమ్మకు గట్టి చిక్కే వచ్చింది. తన మనస్సు కన్న కొడుకుతో మాట్లాడటానికే అంగీకరించడంలేదు. అటువంటప్పుడు కోడలును ఎలా బ్రతిమలాడగలదు

ఎలా అయినా, ఎంత చెడినా కన్న కొడుకునే బ్రతిమాలుదామని బయలుదేరి కొడుకు గదిలోకి వచ్చి నుంచొంది సుదర్శనం తల్లిరావటం చూచాడు కాని మాట్లాడలేదు ఎందుకు వచ్చిందో తెలుసు.

"నాయనా? నీకు తెలీంది ఏమీలేదుగదా! మామయ్య నీకోసం వచ్చాడు నిన్ను రమ్మనమని మామయ్య మరీమరీ బ్రాధేయపడుతున్నాడురా"

"నేను ముందే చెప్పేశాను. చెప్పవలసిందేదో నేను రావటానికి వల్లపడదు" అని సుదర్శనం కోపంతో అనగా

"పెద్దదాన్ని ఏదో చిన్నమాటన్నానని పంతం పట్టావు. నిన్ను కని చిన్నప్పటి నుంచి పెంచి పెద్దచేస్తే నామాట కొంచెం కూడా లెఖ్క లేదుగదా! నేను చేసిన తప్పేముందిరా! నీ కోపతాపాలకు నన్నే గురిచేయా లేమిటిరా! నా నాథుడు లేకపోబట్టి, నేను ఒంటరిదాన్నవబట్టి మీరందరూ ఇలా అంటున్నారు మీ నాన్నగారే వుంటే మీ రిలా అనగలిగేవారా? మీ లెఖ్ఖ కావలసి ఉండునురా" అని ఏడుస్తూ కొడుకు చేయి పట్టుకుంది.

తన తల్లి ముఖములోకి ఒకసారి చూచాడు సుదర్శనం కళ్ళవెంట నీళ్లు బొటబొటా కారుతున్నయ్ తల్లిచేయిపట్టు వదులయిపోతుంది కన్నతల్లితో సరీగా మాట్లాడక చాలరోజు లయింది. వెంటనే తనకు కూడా రెండు కళ్ళలోను నీరు నిండింది. తల్లి రెండు చేతులను పట్టుకొని

"నీ యిష్టము" అన్నాడు.

కళ్ళ నీళ్ళు తుడుచుకొని "రేపే ప్రయాణం" అని నారాయణమ్మ అంటుండగా లక్ష్మి పిల్లవాడిని సుదర్శనానికి అదించింది వాడు బొమ్మను చూడగానే చేతులు చాచాడు కొడుకు చేతిలోంచి మనుమడిని తీసుకొని బయటకు వెళ్ళి తమ్ముడికి యిచ్చింది నారాయణమ్మ

"ఇనస్పెక్షను ఏమయిందో" అని లక్ష్మి చిరునవ్వు నవ్వుతూ, వెక్కిరిస్తున్నట్లుగా చూచింది సుదర్శనంవైపు

"వాయిదా పడింది" అని లక్ష్మిని దగ్గరకు తీసుకున్నాడు స్టేషనులో లక్ష్మి నవ్విన నవ్వును ఒకసారి జ్ఞప్తికి తెచ్చుకున్నాడు సుదర్శనం.

★



చంద్రగిరి రాజమందిరంలో-ముందువరండా-చంద్రగిరి.

ఫొటో -శ్రీ తుమ్మలపల్లి సత్యనారాయణమూర్తి (పిప్పర)